RNI APTEL / 2006 / 17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

₹ : 5

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM

ఎడిటర్ : వై.కనకరాజు

Br Y Kanaka Raju : 7981542666 / 9346960601
Br Y L Raviraju : 9985656511 Br Y Dhana Raju : 9866113513

CHRISTAVANAADU
Post Box No. : 2
AdarshNagar(Po)
Visakhapatnam - 530 040

Website : christavanaadu.weebly.com
christavanaadu@gmail.com | christavanadu@gmail.com
christavanaadu1@yahoo.co.in
facebook: christavanaadu

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సంపుటి : 12 సంచిక : 13 2018 ఫిబ్రవరి 16-28 పేజీలు : 8

సత్యవాక్య పోరాటంలో... 12వ, సంవత్సరం.




(గత సంచిక తరువాయి భాగం)

ప్రభువు నామమును ఘనపరుచు క్రైస్తవులందరు ఆశీర్వదించబడుదురు. వారిని బట్టి అనేకులు ప్రభువుని తెలుసుకొంటూ తమ జీవితాలను ప్రభువు కొరకు సమర్పించు కుంటున్నారు. అలా జీవన విధానము మార్చుకొన్న క్రైస్తవులు క్రీస్తుకు సాక్షులుగా లోకంలో ఉన్నారు. మనమును వారి యందున్న వారమై క్రీస్తునందున్నాము. మన బ్రతుకుకాలం క్రీస్తును గూర్చి సాక్ష్యమిస్తుందని మనం గుర్తెరిగి భయభక్తులతో జీవించాలి. 2లో



మనస్సులో జ్ఞానయజ్ఞం జరగనంతవరకు బయట ఎన్ని యజ్ఞాలు చేసినా ఏ లాభమూ లేదు.
-డా.గరికపాటి



'వేషధారణ' అంటే లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు చూపించడం.
- రెవ.డా. జోసఫ్ కిషోర్
హైద్రాబాద్



మంచి మిత్రులు దొరకడం దేవుడిచ్చిన వరం
- జగపతిబాబు
(కథానాయకుడు చిత్రంలో)

**ఇద్దరు లేక ముగ్గురు!**

నా చిన్నప్పుడు ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలన్నది ఎక్కువగా వినేవారం, సినిమాల్లోనూ, వీధుల్లోనూ దాని తాలూక ప్రకటనలు చూసేవారం. ఇప్పుడేమో సేవకులకు ఇద్దరు లేక ముగ్గురు పెళ్లాలని వింటున్నాం. ఇది కడు ధౌర్భాగ్యమంటున్నారు దేవుని వాక్యాన్ని తమ జీవనంలో చూపేవారు - బ్రదర్ వై.కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

'సిలువనుగూర్చిన వార్త, నశించుచున్న వారికి వెర్రితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి' - 1కొరింథీ.1:18

అందరూ ఆహ్వానితులే!

సికింద్రాబాద్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ వేదికగా

**ఫిబ్రవరి 19 నుండి మార్చి 30 వరకు**

**ప్రతిరోజు ఉదయం 4గం॥ల నుండి 7గం॥ల వరకు**

**'నా ప్రియుని ప్రత్యేకతలు'** అనే అంశంపై

**డా.జాయ్ చెరియన్ ప్రత్యేక ప్రసంగాలు!**



(యు.పి.ఎఫ్. రాంనగర్ చర్చ్ నుండి సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ వరకు బస్సు సౌకర్యము కలదు)

# ఇది నిజం కాదా?!

ఏ మిషనరీ లేక పాస్టరు... విదేశీయులతో మీటింగులు లేక గెట్‌టుగెదర్ లాంటివి పెట్టారంటే చాలు క్రొత్త కార్లు, బిల్డింగులు, స్థలాలు, లేక అధునాతన గృహోపకరణాలు కొన్నట్లే! అలా కాకుంటే విదేశాలు వీరెళ్లొచ్చినా చాలు...! పై చెప్పబడినవన్నీ కొన్నట్లే? ఇలా అనేకమంది విశ్వాసులు రెండు తెలుగు రాష్ట్రాలంతటా తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. ప్రియపాఠకులూ! మీ ప్రాంతాల్లో అలాంటి వారిని గురించి మీకు తెలిస్తే వెంటనే మాకు తెలియజేయండి. సేవకు ఇవ్వబడిన సొమ్ముతో సొంతాస్తులు కూర్చుకొంటూ విలాసాలు వెలగబెట్టుట సేవకాదని వారికి గుర్తు చేద్దాం. తద్వారా వారు మార్పు చెందాలి. సేవ బలపడాలి, మన ప్రభువైన యేసుక్రీస్తు మహిమ పర్చబడాలి. మనందరికి ఆశీర్వాదకారణమదే కావాలి. ఏమంటారు? ఔనంటే వెంటనే అట్టివారి వివరాలు ఫోన్, ఎస్ఎమ్మెస్, ఈమెయిల్ ద్వారా తెలియజేయండి. ప్రభువు మనకు తోడై ఉండి నడిపించి, బలపర్చి, ఘనపర్చును గాక! – ఆమెన్.



Raj 'n' Raj's Charitable Trust

Regd. No. : 297/2016

## రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ రి.నెం.: 297/2016

మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com
Email : rajnrajscharitabletrust@gmail.com

రండి! పాల్గొనండి!! దేవుని దీవెనలు పొందండి!!

# పెంతెకోస్తు ఉజ్జీవ సభలు

## మలకపల్లి

**2018 మార్చి 8,9,10,11 రాత్రి వరకు**


**పరిశుద్ధాత్మపూర్ణులు ప్రసంగించెదరు**

ప్రతిరోజు ఉ॥ 4.30 ని॥లకు, ఉ॥ 9 గం॥లకు, మ॥ 1 గం॥, సా॥ 6 గం॥లకు

**ఎల్లరకు సుస్వాగతం**



**ముళ్లపొదలకు మిడిసిపాటెక్కువ** 2లో



**రుజువు** 4లో



**అపొస్తలురగు యేసు శిష్యులు - వారి పేర్ల అర్థములు** 4లో



**యాత్రికుని ప్రయాణం** 5లో

**(మొదటిపేజీ తరువాయి)** అనేకులకు క్రీస్తు ప్రేమను పంచి, ఆయన మార్గంలోకి నడిపించాలి. క్రైస్తవుల లక్ష్యం అదే కావాలి. క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించని వారు క్రైస్తవులు కానేరరు. మన బతుకుకాలంలో ఎన్ని ఆత్మలను తన కొరకు సిద్దపరచారని ప్రభువు ప్రశ్నిస్తే జవాబు మనదగ్గరుండాలి. ఎన్ని ఆస్తులు కూర్చావని ప్రభువు అడుగరు. ఎన్ని ఆత్మలు సంపాదించారని మాత్రమే అడుగుతారు జాగ్రత్త సుమా! అలా సంపాదించిన ఆత్మలను వాక్యంలో పెంచి లెక్క అప్పగించవలసిన వారే క్రైస్తవులు. మనకోసం దేవుడు వేసుకొన్న లెక్క, మన లెక్క సరిపోవాలి. ఏమాత్రం తక్కువగా లెక్క కనబడినా మనకు ఆయనిస్తానన్న పరలోకం దక్కదు. పరలోకం సంగతి తరువాత చూద్దాం. ముందు మన జీవితం హాయిగా ఉంటే చాలని ఈ లోకంలో అనుకొంటే అది క్రీస్తుకు వ్యతిరేకం. ఆయన సువార్త చేయుట వలన మనము ఈ లోకంలో ఆశీర్వాదాలు పొందుచున్నాము. అవి ఆయన సువార్త ప్రకటింపబడుటకు మనం ఇష్టంగా వాడాలి. ఇది క్రీస్తు మనయెడల చూపిన ఉచిత కృప మాత్రమే. మన బ్రతుకు కాలమంతా ఆ కృపను నిలబెట్టుకొనుచు, మన తరువాత తరము వారును నిలుబెట్టు కొనునట్లు వారిని కూడా క్రీస్తుకొరకు తీర్చిదిద్దాలి. అలాంటి క్రైస్తవ జీవితం గలవారి వలన ఆయన ప్రకటింపబడుటచే మాత్రమే ఆయన లోకానికి ఆశ్చర్యకరుడుగా కనబడతారన్నది నిర్వివాదాంశం. ఆయనను ఆశ్చర్యకరునిగా నిరూపించు అనేక సంఘటనలు పరిశుద్ధ గ్రంథం నందు కలవు. అవి మననోటి వెంట చెప్పబడి లోకులు నమ్మాలంటే ముందు మన జీవితం వారికి కొంతమట్టుకైనా ఆశ్చర్యం కలిగించేదిగా ఉండాలి. ఎప్పటికప్పుడు మన జీవితాలెలా ఉన్నాయో ఆలోచించుకొని తీర్చిదిద్దుకొను అవసరముంది. యేసుక్రీస్తును మనం ప్రకటింపకపోయినను ఆయన లోకానికి ఆశ్చర్యకరుడే. ఆయన శకపురుషుడు. ప్రపంచ చరిత్రను క్రీస్తుశకము, క్రీస్తుకు పూర్వమని వ్రాయబడునట్లు చేసుకున్న ఆశ్చర్యకరుడాయన. ఇది లోకుల కన్నులకు ఆశ్చర్యం కల్గిస్తుందనుటకు ఎట్టి సందేహం లేదు. ఆశ్చర్యకరరీతిన ప్రపంచాన్ని తన శకంలో నడిపిస్తున్న ఆ ఆశ్చర్యకరున్ని గూర్చి మన బ్రతుకు కాలంలో సంపూర్ణంగా ప్రకటించేట్లు మనముండాలి. ఆయన శకాన్ని అనుసరించుట తప్ప ఈ ప్రపంచానికి వేరొక దారి లేదు. లోక చరిత్రను ఇంతగా ప్రభావితం చేసిన , చేస్తున్న ఆయన్ను ఇప్పటికీ ఆశ్చర్యకరుడు కాదంటారా? ఇంత వివరణ చదివిన మీకన్పించుటలేదా? ఆలోచించండి. ఐతే పరిశుద్ధ గ్రంథంలో ఈ వాక్యం చదవండి.




**ఆశ్చర్యక్రియలు జరిగించు దేవుడవు నీవే. జనములలో నీ ప్రభావమును నీవు ప్రత్యక్షపరచు కొనియున్నావు. ★**

నేటికి సుమారు 2750 సం॥ల క్రితం అనగా క్రీస్తుకు పూర్వము సుమారు 750 సంవత్సరాలప్పుడు పలుకబడిన పై దేవుని మాట నేటి దినాలలో మన జీవితాలలో ఎంత ఖచ్చితంగా నెరవేరిందో మనకు తెలుసు. క్రీస్తు శకము ద్వారా ఆయన తన ప్రభావమును లోకానికి చాటారు. ప్రత్యక్షంగా మన కన్నులకు కనబడుతుంది. అటువంటి అధిక్యతను పొందుటకు ఆయన ఎటువంటి యుద్ధాలు, వ్యాపారాలు, మోసాలు చేయలేదు. కేవలం తండ్రియైన దేవున్ని ప్రేమించారు. దేవుని చిత్తాన్ని లోకాన జరిగించారు. దేవుని ఉన్నతత్వాన్ని తన జీవన శైలిలో చూపించారు. ఈ సంగతి పరిశుద్ధ గ్రంథం చదువువారికి తెలిసిన సంగతే.

**సూర్యుడు నిలుచునంతకాలము చంద్రుడు నిలుచునంతకాలము తరములన్నిటను జనులు నీయందు భయభక్తులు కలిగియుందురు. ★**

పరమ తండ్రియైన దేవాధిదేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును అనుసరించు వారిపై గల అపార ప్రేమను వ్యక్తపరచిన పై వాక్యాన్ని మీరు చదివి గ్రహించారని ఆశిస్తున్నా . ఆయన రాజ్యాన్ని గూర్చిన మరొక వచనం మనందరి ఆధ్యాత్మిక మేలుకోసం.....

**సముద్రము నుండి సముద్రము వరకు నది మొదలుకొని భూదిగంతముల వరకు అతడు రాజ్యము చేయును. ★**

ప్రభువైన యేసుక్రీస్తు రాజుగా స్థాపించబడిన రాజ్యములో క్రైస్తవులందరూ పాలివారే. అందరము ఆయన ప్రజలమై యున్నాము. ఆయనే మనందరికి రాజు. ఆయన రాజ్యము ప్రవచన సారము. ఆ రాజ్యములో నాటి నుండి నేటి వరకే గాక ఏనాటికైనా ఉన్న క్రైస్తవులందరూ ధన్యులే సుమా! ఆయన రాజ్యాన్ని గురించి దానియేలు గ్రంథమందు చెప్పబడిన ప్రవచనం

**పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించెను. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందిన వారికి (క్రైస్తవులకు) గాక మరెవరికిని చెందదు. అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగముల పర్యంతము నిలుచును. ★**

పై దేవుని వాగ్దానము మన ప్రభువైన యేసుక్రీస్తు నోట పలుకబడింది. ఆయన నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదని, పరలోక సంబంధమైనదని చెప్పినట్లు పరిశుద్ధ గ్రంథంలో మనం చూడగలం. మరణాన్ని జయించి క్రీస్తు (అభిషిక్తుని)గా లేచినప్పుడు ఆయన రాజ్యం స్థాపించబడింది. అది అనేక సంవత్సరాలకు ముందే పలుకబడిన ప్రవచనం నెరవేర్పుకు సాదృశ్యం. ఆ పరలోక రాజ్య వారసులే క్రైస్తవులని నేడు మనమెరుగుతున్నాం. అనేకులు ఎరుగునట్లు సువార్త ప్రకటిస్తున్నాం. అందుకు దేవునికి స్తోత్రం. ఆ రాజ్య వారసులుగా జీవిస్తూ మనపై రాజుగా ఉన్న ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి పరిశుద్ధ గ్రంథంనందు వ్రాయబడియున్న ఆయన చేసిన ఆశ్చర్య కార్యములను ప్రజలందరికిని వివరింపబద్దులము. ఆ విధంగా క్రైస్తవ జీవితము ప్రేమతో కూడినదైతే ఈ క్రింది వచనాన్ని మన బ్రతుకు కాలంలోనే నెరవేర్చువారమై దేవుని కృపను పొందుతాము. కృపకు పాత్రలగుటకు ప్రయత్నిద్దాం!


**ప్రభువా నీవు మహాత్మ్యము గలవాడవు, ఆశ్చర్యకార్యములు చేయువాడవు. నీవే అద్వితీయ దేవుడవు. " నీవు సృజించిన అన్యజనులందరును" వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేయుదురు. ★**

పై వచనాన్ని మన బ్రతుకు కాలంలో నెరవేర్చాలని ఆశిద్దాము – ఆమెన్ (అట్లవును గాక)

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

# ముళ్లపొదలకు మిడిసిపాటెక్కువ

దేవుని సృష్టి యావత్తుకూ మకుటం లాంటివాడు మానవుడు. ఈ విశ్వమంతటినీ ఏలడానికి, ఆనందించడానికి, ఆ ఆనందాన్ని అందరితో పంచుకోవడానికి మానవున్ని దేవుడు సృష్టించాడు (ఆది 1:28, కీర్తనలు 8:5) కాలక్రమంలో మానవుడు తన ప్రత్యేకతను పోగొట్టుకున్నాడు. మానవునికంటూ దేవుడు ఒక ప్రత్యేక పథాన్ని నిర్దేశించి అందులో అతనికి పరిపూర్ణమైన, నిత్యమైన ఆనందాన్ని దాచిపెట్టాడు. అయితే ఆ పథం నుండి పక్కకు తొలగడంలో ఉన్న క్షణికానందం కోసం మానవుడు దేవుడిచ్చిన నిత్యమైన ఆనందాన్ని, దేవునితో తనకున్న అనుబంధాన్ని పణంగా పెట్టాడు. దైవ మానవ సంబంధాలకు ఆదినుంచి ఇదే ప్రతిబంధకంగా మారింది.


రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

ఒకసారి అడవిలోని చెట్లు... తమకు రాజుగా ఉండమని ముందుగా ఒక ఒలీవచెట్టును, తరువాత అంజూరపు చెట్టును, ద్రాక్ష చెట్టునూ అడిగాయి. ఇశ్రాయేల్‌లో ఈ మూడూ అతి ముఖ్యమైన చెట్లు, ఈ చెట్లు లేకుండా అక్కడి ప్రజల దైనందిన జీవితాన్ని ఊహించుకోలేం. ఆ చెట్లు అదే జవాబు చెప్పాయి. దేవునికి, ప్రజలకు ఆనందాన్ని పంచి ప్రజల సంక్షేమానికి పాటుపడే బాధ్యతను పక్కనపెట్టి, రాజరికాన్ని చేపట్టడం వీలుకాదన్నాయి. విధిలేక ఆ చెట్లు ఒక ముళ్ళపొదను ఆశ్రయించి తమకు రాజుగా ఉండమని కోరగా, ఎడారిలో అత్యంత దీనస్థితిలో ఉన్న ముళ్ళ పొదకు అనుకోకుండా వచ్చిన ఈ నడమంత్రపు అవకాశంతో కళ్ళు నెత్తికెక్కాయి. మీరంతా నా నీడను ఆశ్రయించకపోతే మిమ్మల్నే కాదు, అడవినంతటినీ కాల్చివేస్తానంటూ విర్రవీగిపోయింది. ఎడారిలో ముళ్లపొదదే నీడలేని బతుకైతే, అది మరొకరికి నీడనివ్వగలదా? మధురమైన ఫలాలనివ్వగల మహావృక్షాలు మాకెందుకులే అని పక్కకు తప్పుకుంటే, సంఘంలో ముళ్లపొదలదే అరాచకమైపోతుంది. ముళ్ళపొదలు ఫలాలను ఇవ్వలేవు. కాని అడవిని తగలబెట్టడం వంటి విధ్వంసక శక్తుల్ని మాత్రం బోలెడు కలిగి ఉంటాయి (నిర్గమ 22:6, మత్తయి 13:7).

అర్థవంతమైన జీవితం కలిగి ఉండాల్సిన విశ్వాసులు ఉన్నట్టుండి ముళ్ళపొదలుగా మారి మిడిసిపడటం కూడా మనం నిత్యం గమనించే ఒక సత్యం. గర్వం, అతిశయం వంటి అవలక్షణాలు నాశనానికి నడిపించే దారులని తెలిసీ అదే బాటను ఎంచుకున్న వారికి ఈ ఉపమానం ఒక హెచ్చరిక. సాత్వికత్వం, సౌశీల్యం ఫలాలుగా ఉన్న జీవితం అనునిత్యం ప్రభువును కలిగి పచ్చగా ఉంటుంది. ఎన్నటికీ తరగని ఫలాలు వారి ద్వారా లోకానికి అందుతాయి. ముళ్ళపొదలు ఎంత మిడిసిపడినా వాటికి విలువలేదు. మహావృక్షాలనుకొని భ్రమపడినవారు ఉన్నట్టుండి ముళ్ళపొదలుగా సాక్షాత్కరించడం, మహనీయులనుకున్న వాళ్ళు వట్టి మట్టికాళ్ళ ప్రతిమలని తేలడం మనం జీర్ణించుకోలేని విషయం. అయితే ఆ ముళ్ళపొదల మధ్యే దేవుడు తనవారిని నిలబెడతాడు. వారే సంఘం, సౌవార్తిక చరిత్రను తిరగరాస్తారు.


# అధ్యక్షుడు, సంఘపెద్ద, సంఘ నాయకులు ఇలా ఏ పేరేతైనేం... ఇలా ఉండరాదు

- ❑ సంఘ సొమ్ములు దొంగలెక్కలతో, కమీషన్లతో దోచుకొనువారిగా
- ❑ ఇద్దరు ముగ్గురు పెళ్లాలు గలవారిగా
- ❑ మోసగాళ్లుగా, పరిశుద్ధగ్రంథం జ్ఞానమెరుగనివారుగా
- ❑ పరిశుద్ధగ్రంథంలోగల విషయాలెరుగని పిల్లలు గలవారిగా
- ❑ లోకస్థులు తమ బతుకులను ఎరుగకున్నా...
కనీసం ఉంటున్న వీధిలోనైనా మంచి సాక్ష్యంలేకున్నవారిగా
- ❑ 'కుటుంబం' దేవునిలో సాక్షులుగా కనబడని విధంగా
- ❑ మా బతుకులు ఇలా బతుకుతున్నాం అని లోకానికి నిర్భయంగా చెప్పలేనివారిగా
- ❑ మన ప్రభువైన యేసుక్రీస్తు వారిని తమ పరిధిలోనున్న వారికైనా ప్రకటింపనివారుగా

పైకోవకు చెందినవారు ఎలా ఉండాలన్నదానిగూర్చి అనేక సంగతులు దేవుని వాక్యంలో చూడగలం. పరిశుద్ధగ్రంథంలో వాటిని చదివి గ్రహించి ఎరుగుటే ఆశీర్వాదం. దేవుని తీర్పు వాక్యాన్ని బట్టియే ఉంటుంది. తీర్పులోనికి అట్టివారు రాకూడదన్న కోరికే ఈ వివరణ. అందరూ దేవుని వాక్యంలో తమ బ్రతుకులను సరిచేసుకొని తీర్చిదిద్దుకోవాలన్నదే వాక్యప్రేమికుల ఆకాంక్ష. దాన్నే క్రైస్తవనాడు మరోసారి ఈ విధాన గుర్తుచేస్తోంది.

**టిప్స్ :** ➤ కిటికీలు, గోడలపై ఉన్న క్రేయాన్ గీతలు తొలగిపోవాలంటే.. వాటిపై టూత్‌పేస్ట్ రుద్ది, పొడివస్త్రంతో నెమ్మదిగా తుడిచి చూడండి. ➤ గాజు వస్తువులు కొత్తవాటిలా కన్పించాలంటే.. గోరువెచ్చని నీటిలో కొంచెం మొక్కజొన్న పిండి వేసి ఆ వస్తువులను పావుగంట నానబెట్టి ఆ తరువాత పొడివస్త్రంతో తుడవాలి. ➤ ఉల్లిపాయ, వెల్లుల్లి తరగగానే చేతుల్ని వంట సోడాతో శుభ్రంచేసుకొంటే.. ఆ పదార్థాల తాలూకు వాసన రాదు.
➤ మార్బుల్ నేల అందంగా మెరవాలంటే.. నీటితో తుడిచే ముందు కాస్త బోరిక్ పొడి చల్లి చూడండి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

# ఇచ్చుట దైవత్వం

**మీ** ఈవిని ఆపేక్షించి ఇచ్చుటను గూర్చి నే చెప్పట్లేదు. మీరు మరింత ఆశీర్వదించబడాలని నేనెంతో కోరుతూ ఇచ్చుటలో మీరందరూ ఎంతో వర్ధిల్లాలని ఆపేక్షిస్తున్నా. అందుక్కారణం ఒక్కటే 'ఇచ్చుటన్నది దైవత్వం'. దేవుడు మనల్ని ఎంతో ప్రేమించారు. మనల్ని బట్టే లోకాన్నీ ప్రేమించారు. మనమే లేకుంటే ఈ లోకంతో ఆయనకేం పని? ఆలోచించండి! ఈ లోకము, అందున్న సమస్తాన్ని మనకోసం చేసి మనల్ని దానికి అధిపతులనుగా చేసిన దేవుని ప్రేమను ఏమని వర్ణింపగలం? వర్ణించేందుకు ఈ మాటలూ... చేతలూ చాలవు. అనేక సంభ్రమాశ్చర్యాలకు నిలయమైన ఈ లోకాన్ని మనకు ఆయన ఉచితంగానే ఇచ్చారు. మనకు ఈ లోకంలో ఉన్నవన్నీ ఎంతో అవసరమని ఇప్పుడు మనం తెలుసుకుంటున్నాం. మనం పుట్టక మునుపే అవి మనకవసరమని తెలిసి, వాటిని సృజించిన ఆయన తండ్రిప్రేమ ఎట్టిదో అందరూ ఎరగాలి. మన అవిధేయతను బట్టి ఆయన తన ప్రియ కుమారున్ని ఈ లోకానికి పంపి మన నిమిత్తం ఆయనకు ప్రాయశ్చిత్తం చేసారు. ఇది లేఖన సత్యం. తద్వారా మనల్ని రక్షించారు. అట్టి స్థితిలో కూడా దేవుడు మనల్నేమీ అడగలేదు. పరిశుద్ధ గ్రంథంలో కొందర్ని కొన్ని విషయాలు దేవుడు అడిగినట్లు చూడగలం. అందులో కూడా ఆయన మన మేలునే కోరారు. సృష్టి అంతా కూడా దైవత్వాన్ని పుణికిపుచ్చుకొని మనల్ని ఏమీ అడగక, మనకోసం ప్రతీదీ ఇస్తూనే ఉంది. సృష్టికి తెలిసింది 'ఇచ్చుట దైవత్వం.' ఆయనకు స్వరూపాలమైన మనలో ఎందరికి తెల్సు ఇచ్చుటంటే? ఇచ్చుటలో ఉన్న హాయి నెరిగినవారే ఈ లోకంలో సుఖసంతోషాలతో శాంతి సమాధానాలతో వర్ధిల్లగలరు. అందుకు వారికి ఈ లోకంలో ఏమీ ఉండక్కర్లేదు. వారిని ఈ లోకంలో కనిన దేవుడు వారి హృదయాల్లో ఉంటే చాలు! ఆ దేవుని గురించి వారు నిత్యం ఎరుగుతూ, తామెరిగినదాన్ని ఆచరిస్తేచాలు. అందుకు మనందరికి దేవుడు చూపిన సులువైన మార్గం 'పరిశుద్ధ గ్రంథ ధ్యానం.' అది చేస్తేచాలు 'ఇచ్చుటన్న దైవత్వాన్ని' మనలో పరిపూర్ణంగా నింపుకోగలం. అందుకు మనకు సహాయకులు మన ప్రభువైన యేసుక్రీస్తువారే. 'దేవునికి స్తోత్రము'.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** **అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్**

| | |
|---|---|
| **CHRISTAVANAADU** | **Y.DHANA RAJU** |
| **Andhra Bank** | **State Bank of India** |
| ***Current A/C*** **: 13 96 111 00 00 00 52** | **S/B A/c No.: 34513409917** |
| IFS Code : ANDB0001396 | IFS Code : SBIN0010602 |
| Adarsha Nagar Branch, Visakhapatnam | Vishalakshi Nagar, Visakhapatnam |

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



# శ్రమల్లో ఆశీర్వాదం!

'శ్రమ' వినడానికే భయపడే పదం. ఎవరూ శ్రమలు రావాలని కోరుకోరు. అంత సాహసం ఎవరూ చేయ్యలేరు. ఇది లోక సహజం. అందుకే ప్రపంచంలో ఈ మాటంటే అనేకులకు నచ్చదు, ఇష్టపడరు కూడా. ఎవరైనా ఆశీర్వాదానికి పాత్రులయేందుకు ఇష్టపడతారేగాని, శ్రమలపాలగుటకు అసలు ఇష్టపడరు. అందుక్కారణం... 'శ్రమ' అనేది ఏ రూపంలో వస్తుందో, ఏం చేస్తుందోనన్న భయం. కొందరు ఏవైనా శ్రమలొస్తే ఆ శ్రమలకు దేవుడే కారణమని తెగ బాధపడిపోవుటా చూస్తుంటాం. ఇంకొందరైతే 'ఛ.... ఎప్పుడూ ఇదేం బతుకురా బాబు, ఎప్పుడూ ఏదో శ్రమ' అని బాధపడిపోవుటా మనకు తెలిసిందే. మరికొందరు దేవునిపై విశ్వాసం ఉంది బ్రదర్ కానీ శ్రమలు వెంటాడుతున్నాయి అని నిరుత్సాహపడుటా చూస్తుంటాం. ఇదీ నేడు క్రైస్తవేతరులేగాక అనేకమంది క్రైస్తవుల జీవితం కూడాను. దేవుని ద్వారా ఆశీర్వాదం పొందుటకు ఇష్టపడేవారు ఆయనను బట్టి శ్రమపడుట తగదాయని ప్రశ్నించుకోరు. అలాగని నిత్యమూ శ్రమలను అనుగ్రహించుట దేవునికి ఇష్టముండదు. తన కుమారులు ఎప్పుడు సుఖసంతోషాలతో అనేకులకు మాదిరికరంగా ఉండాలనే దేవుడు చూస్తారుగాని శ్రమలపాలు చేయుటకు ఇష్టపడరు. ఈ విషయం అనేకమంది క్రైస్తవపండితుల ప్రసంగాలలో చెప్పుటా వింటున్నాం.

ఉదాహరణగా యోబుగ్రంథంలో చూడగలం. యోబు లోక ఆశీర్వాదాలతో వర్ధిల్లుచుండేవాడు. కొంతకాలం శ్రమ తరువాత మరలా రెండింతల ఆశీర్వాదం పొందినట్లు చూస్తాం. ఆశీర్వాదం గురించి ఎక్కువగా చర్చించలేదు గాని ఆయనపడ్డ శ్రమలలో ఎన్నో విషయాలు చర్చించబడినట్లు మనమా గ్రంథంలో చదువగలుగుతున్నాం. యోబు శ్రమలద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నారు, నేర్చుకున్నారు. దేవుని పక్షంగా ఆయనకు సహాయం చేసేవారు ఎవరూ లేరని గ్రహించగలిగాడు. చివరకు భార్యకూడా విడనాడింది. ఈ ఉదాహరణ ద్వారా శ్రమవచ్చినప్పుడు మనకు మేలు చేసేవారికంటే కీడుకు ప్రోత్సహించేవారే అధికులవుతారని గ్రహించగలము. శ్రమలు ఎవరికైనా పాఠాలు కావాలేగాని గుణపాఠాలు కారాదు. దేవుడు శ్రమలను అభివృద్ధి నిమిత్తమే మనకు అనుగ్రహించారేగాని నాశనమగుటకు కాదన్నది ఎరుగుట ఎంతో ఆశీర్వాదకరం. అలాగే శ్రమ అనేది కొంతకాలమేనన్న విషయం కూడా మనం నిరంతరం గుర్తుంచుకోవాలి. ఒకవంతు శ్రమ మనకు వచ్చిందంటే వెనువెంటే రెండింతల ఆశీర్వాదం పొందగలమని యోబు ద్వారా తెలుసుకోగలం. ఏమంటారు! శ్రమలు వస్తే దేవుని దూషించుట మాని ఆయన చిత్తాన్ని గ్రహించాలి. తద్వారా ఆశీర్వాదాన్ని పొందుటకు పాత్రులమవాలి.

**క్రీస్తునందు విశ్వాసముంచుటమాత్రమే గాక ఆయన పక్షమున శ్రమపడుటయు ఆయన పక్షమున మీకు అనుగ్రహింపబడెను.★**

ఇలా అందుకు సంబంధించిన ఎన్నో వచనాలు బైబిల్లో దేవుడు మనం శ్రమల్లో బలపడేందుకు వ్రాయించి ఉంచారు.వాటిని చదివి ఆచరణలో చూపితే చాలు. లోక, పరలోక ఆశీర్వాదాలన్నవి వాటంతటవే మన కాళ్ల దగ్గరకు వస్తాయి. మనం కాళ్ళు ఈడ్చుకుంటూ వాటికోసం వెంపర్లాడక్కర్లేదు.

**ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమను గూర్చి మీకేదో యొక వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి**

**క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీరు పాలివారైయున్నంతగా సంతోషించుడి.**

**క్రీస్తు నామము నిమిత్తము మీరు నిందపాలైనయెడల మహిమాస్వరూపియైన ఆత్మ, అనగా దేవుని ఆత్మ, మీమీద నిలుచుచున్నాడు గనుక మీరు ధన్యులు.★**

క్రీస్తు శ్రమల్లో సంతోషించేవారిని 'ధన్యులని' దేవుడే అనుట ఎంత ఆశీర్వాదమోగదా. 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# టివీల్లోనూ, బహిరంగ సభల్లోనూ బోధిస్తున్న వారికో మాట!

తప్పుడు బోధలు, ఇష్టానుసార బోధలతో క్రైస్తవులను గలిబిలి చేస్తున్నవారెవరిని విడిచిపెట్టం. పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడిన వాటి ప్రకారం వారి బోధలను ఖండిస్తాం. నిజమేంటో తెలియజేస్తాం. టి.వి.ల్లో కనబడే అనేకమంది బోధించేవాటిని గ్రుడ్డిగా నమ్మే అమాయకులైనవారున్నారు. ఆ బోధల మాయలోపడి తమ కష్టార్జితాన్ని వారికిస్తున్నవారున్నారు. అవి అనేకచోట్ల బోధకులకు ఆస్తులుగా మారుతున్నాయేగాని ప్రభువు పరిచర్యకు ఉపయోగపడక దుర్వినియోగం అవుతున్న సంఘటనలు చూస్తున్నాం.. వింటున్నాం. ఈ జాడ్యం బహిరంగ సభల్లో బోధిస్తున్న అనేకుల్లోనూ కన్పడుతుంది. వారినీ విడిచిపెట్టం. తప్పుడు బోధలు నరకానికి మార్గాలని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. ఆ నరకాగ్ని నుండి కొందరినైనా రక్షించాలన్న మా తాపత్రయమే ఇది. రాష్ట్రవ్యాప్తంగానున్న అనేకమంది వాక్యాసక్తిపరుల ఆవేదన కూడాను. – బ్రదర్ వై. కనకరాజు



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే... దుర్బోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

**'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'**

## దేవునికి పక్షపాతం లేదు.. అందరి హృదయాలు ఒకటే!

# హృదయంలో నిండేదేంటి?

మనలో ప్రతి తరంలోను ఒకరికొకరికి మధ్య అనేక భేదాభిప్రాయాలుండుట చూస్తున్నాం. వ్యక్తిగత జీవితాల్లో అభిప్రాయభేదాలుండుట సహజమే! కానీ... దేవుని వాక్యంలోను, సంఘాల నడుమ పద్ధతుల్లోను భేదాలుండుట విన్నవారికి చూసేవారికి అసహజంగా కన్పిస్తాయి. అందువల్ల అనేకచోట్ల దైవవాక్య వ్యతిరేక శక్తులు ప్రబలుచుండుట కూడా చూడగలం. దీనంతటికి ఒకేఒక కారణం మనలో అనేకులు లేఖనాలను దైవోద్దేశంతో హృదయాల్లో నింపుకొనకపోవుటేనన్నది నిర్వివాదాంశం. దేవుని వాక్యంలో మానవ హృదయానికెంతో ప్రాముఖ్యముంది. కాబట్టి మన హృదయం ఎలా ఉండాలి? ఎక్కడ ఉండాలి? ఏం చేయాలన్నది ఎరుగుట నేడెందరికో అత్యవసరం. అది ఎరిగిన వారందరూ దేవునిలో ఎదుగుతూ మరనేకులకు ఆదర్శంగా జీవించగలరు.

ముందుగా మన హృదయం ఎలా ఉండాలి? అన్న ప్రశ్నను గూర్చి లేఖనం ఏం చెప్పింది? దేవుడు మనల్ని నిరించేప్పుడు మన హృదయాన్ని ఎలా నిర్మించారో అలానే ఉండాలి. మనం ఎదుగుతున్న కొలది ఆ హృదయంలో దేవుని వాక్యాలే నిండాలి. తద్వారా మన బ్రతుకు పండాలి. దేవునికి పక్షపాతమేమియు లేదని లేఖనాలను బట్టి మన మెరుగుదుము. కాబట్టి పక్షపాతమేమియు లేని దేవుడు భూలోకనివాసులందరి హృదయాలను ఒకేలానే నిర్మించారని లేఖనం సాక్ష్యమిస్తుంది.

**భూలోక నివాసులందరి వైపు ఆయన చూచుచున్నాడు. ఆయన 'వారందరి' హృదయములను ఏకరీతిగా నిర్మించినవాడు. ★**

పై వాక్యాన్ని బట్టి దేవుడు మన (లోకులందరి) హృదయాలను ఏకరీతిగా చేసారని గ్రహించగలుగుతున్నాం. హృదయమనేది మనుష్యుల్లో ఒక ఖాళీ జాగా లాంటిదని గ్రహించాలి. ఆ ఖాళీ చోటులో ఏవైనా నిలుపుకోవచ్చు. అవి మంచి మాటలైనా, చెడుమాటలైనా. ఎందుకంటే మన ప్రభువైన యేసుక్రీస్తు మాటల్లో.. హృదయం 'నిండిన' దాని బట్టి నోరు మాట్లాడుతుందని కన్పడుతుంది. కాబట్టి మానవులెవరైనా తమ తమ జీవితాలను నడుపుకొనేందుకు హృదయమన్నదే ముఖ్యమని గ్రహించాలి. హృదయంలో నిండింది మనిషి మస్తిష్కంలో రూపుదిద్దుకొని ఆ మనిషిని నడిపిస్తుందని పరిశుద్ధగ్రంథంనందున్న లేఖనాలను బట్టి గ్రహిస్తున్నాం. అందువల్ల హృదయాన్ని గూర్చి 'లేఖనాలు' ఏం వెల్లడి పరుస్తున్నాయో గ్రహించాలి. వాటిని మన బ్రతుకుల్లో అన్వర్థించుకొని ప్రభువన్నట్లు లోకానికి మనమొక వెలుగులా ప్రకాశిద్దాం. తద్వారా యేసుక్రీస్తు నెరుగని వారెందరికో ఆయనను గూర్చి ప్రకటిద్దాం. తండ్రియైన దేవుని చిత్తాన్ని మన కుటుంబాల్లో సహ మహిమపరుద్దాం. ఇక హృదయాన్ని గురించి....


హృదయమన్నది ఓ ఖాళీగానున్న భాగమని పైన మనం చెప్పుకున్నాం. దాంట్లో ఏవి నింపుకుంటే అవసరానికి వాటినే మనం వాడగలం. కాబట్టి మన ప్రభువైన యేసుక్రీస్తు వారి మాటలను బట్టి మన హృదయాల్లో నింపుకొనే వాటి విషయమై జాగ్రత్త పడదాం. మన హృదయాల్లో ఏవేమి నింపితే మనమనే మాట్లాడతామని చెప్పిన యేసు పలికినదోసారి చదువుతూ ముందుకు సాగుదాం...

**హృదయమందు నిండియుండు దానినిబట్టి నోరు మాటలాడును గదా. ★**

పై వాక్య భావాన్ని బట్టి మన హృదయమనే ధననిధిలో దేవుని గూర్చిన మాటలు నింపుకోవాలి. ఎప్పట్నుంచి నింపుకోవాలి? బాలుడుగా ఉన్నప్పట్నుంచే నంటుంది పరిశుద్ధ గ్రంథం. అవి మన నోటనుండి బయటకొచ్చేటప్పుడు మన కుటుంబీకులు, స్నేహితులే గాక వినిన వారనేకులకు ఆదరణతో బలపరుస్తాయి. తద్వారా వారూ దేవునిలో ఎదిగి లోకానికి తమవంతు సేవ తాము చేయగలరు. మరణపర్యంతము దేవుని యొద్దకు తమ ఆత్మను చేర్చుకొను భాగ్యాన్ని పొందగలరు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా చెడువిషయాలతో తమ హృదయాన్ని నింపుకొంటుంటే వారంతకంతకు చెడిపోయి తమ తరమువారికి కంటకులుగా మార్చారనుటకు ఎటువంటి సందేహమును లేదన్న పరిశుద్ధ గ్రంథ పండితుల మాట ఎంతైనా ఆలోచించదగిందే!

క్రైస్తవ విశ్వాసులైన
కాపు, కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, బి.సి. తదితర కులాల
వివాహ సంబంధాల కోసం
సంప్రదించండి : కె.ఏడుకొండలరెడ్డి, నెల్లూరు. ఫోన్ : 9440649277

# అపొస్తలురగు యేసు శిష్యులు - వారి పేర్ల అర్థములు




బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల., చర్చ్ ఆఫ్ క్రైస్ట్, చీపురుపల్లి, విజయనగరం జిల్లా.

1. సీమోను పేతురు
   సీమోను = ఆలకించుట (మత్తయి 4:18); పేతురు = కేఫా = రాయి (మత్తయి 16:18)
2. జెబెదయి కుమారుడగు యాకోబు
   యాకోబు = అతిక్రమించువాడు (ఆది.కాం. 25:26)
3. యాకోబు సహోదరుడగు యోహాను
   యోహాను = యెహోవా కృపాదానము (అపొ.కా. 1:13)
4. అంద్రెయ = పౌరుషము గలవాడు (మత్తయి 10:2)
5. ఫిలిప్పు = అశ్వప్రియుడు (యోహాను 1:43-48)
6. బర్తొలొమయి / నతనయేలు = దేవదానము (అపొ.కా. 1:13)
7. మత్తయి = యెహోవా దానము (మత్తయి 10:3)
8. తోమా = కవలవాడు (మత్తయి 10:3)
9. అల్ఫయి కుమారుడగు యాకోబు = అతిక్రమించువాడు (ఆది.కాం. 25:26)
10. తద్దయి = ప్రియుడైన బిడ్డ (యాకోబు కుమారుడైన యూదా అపొ.కా. 1:13)
11. కనానీయుడైన సీమోను = ఆలకించుట (మత్తయి 4:18)
    జెలోతే (మతాభిమాని) అనబడిన సీమోను (అపొ.కా. 1:13)
12. యేసును అప్పగించిన ఇస్కరియోతు యూదా = స్తుతి (ఆది.కాం. 29:35)

# రుజువు

మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి – మత్తయి 5:16.

మీరు మీ ప్రవర్తన ద్వారా యేసుప్రభువు యొక్క శిష్యులు అని ఇతరులు గ్రహించవలెను. మీ ప్రవర్తన, మీ మాటలు, మీ దుస్తులు యేసుప్రభువును ఘనపరచునదిగా ఉండవలెను.



డా.పి.బి.మనోహర్
తెనాలి

పాల్ గుట్సావే డోర్ (Paul Gustave Louis Christophe Dore) అను ఫ్రాన్స్ దేశపు చిత్రకారుడు ఐరోపాలో పర్యటించుచుండగా ఆయన పాస్‌పోర్ట్‌ను పోగొట్టుకున్నాడు. జర్మనీ దేశపు సరిహద్దును దాటుచుండగా పాస్‌పోర్ట్ చూపించనిదే తమ దేశములో ప్రవేశించుటకు అనుమతి ఇవ్వమని జర్మన్ సరిహద్దు అధికారి అన్నాడు. తాను గుట్సావే డోర్‌ని అని చెప్పితే "మీరు గుట్సావే డోర్ అని రుజువు చేస్కోండి" అని ఆ అధికారి అన్నాడు. గుట్సావే వెంటనే ఒక కాగితము తీసుకొని ఆ అధికారి బొమ్మను చిత్రించాడు. తన చిత్రమును అంత చక్కగా చిత్రించినందుకు ఆ అధికారి సంతోషించి గుట్సావేను లోపలకి అనుమతించాడు.

జర్మనీకి చెందిన ఫ్రింట్జ్ క్రీస్లార్ (Fritz Kreisler) గొప్ప వాయిద్యకారుడు. ఒకరోజు ఆయన లండన్‌లో కచేరి చేయుటకు వెళ్లారు. అక్కడ కొంత సమయము ఉండుట వలన ఒక సంగీత వాయిద్యములు అమ్మే షాపులోనికి వెళ్లాడు. అతని చేతిలోని వయోలిన్ చూసి షాపు యజమాని "సార్! మీ వయోలిన్‌ను ఒకసారి చూడవచ్చునా?" అన్నాడు. క్రీస్లార్ వయోలిన్‌ను అతని చేతికి అందించాడు.

షాపు యజమాని ఆ వయోలిన్‌ను చూసి వెంటనే బయటకు వెళ్లి పది నిమిషముల తరువాత ఇద్దరు పోలీసులతో తిరిగి వచ్చాడు. పోలీసులు క్రీస్లార్ గారితో "నిన్ను అరెస్ట్ చేస్తున్నాము" అన్నారు. క్రీస్లార్ ఆశ్చర్యపోతూ "ఎందుకు" అని ప్రశ్నించాడు. పోలీసులు "క్రీస్లార్ గారి వయోలిన్‌ను దొంగలించారు" అన్నారు. క్రీస్లార్ వారితో "నేను దొంగిలించడము ఏంటి? నేనే క్రీస్లార్‌ని" అన్నాడు. పోలీసులు అతని మాట నమ్మలేదు. క్రీస్లార్ వెంటనే తన వయోలిన్ తీసుకొని తనకు ఇష్టమైన సాంగ్ "మై మదర్ టాట్ మీ" అనే పాటను వాయించారు. ఆ సంగీతము వినగానే పోలీసులు సంతృప్తిపడి "క్షమించండి" అని చెప్పి వెళ్లిపోయారు.

మీరు క్రైస్తవులమని రుజువు చేసుకొనమని చెబితే మీరు తగిన ఆధారము చూపించగలరా? మీ ఇంటిని సోదా చేస్తే మీరు క్రైస్తవులని రుజువు చేసే ఆధారాలు లభించునా? మీ ఫ్రిజ్‌లో మద్యపు సీసాలు, మీ షెల్ఫులో అశ్లీల పుస్తకాలు, నీ టేబుల్‌పైన సినిమాల సీడీలు, మీ షర్ట్ జేబులో సిగరెట్టులు, మీ బీరువాలో మాదక ద్రవ్యములు (డ్రగ్స్) ఉంటే మీరు దేవుని (పిల్లలు) కుమారులు ఎలా అవుతారు? మనము చెప్పకుండానే మనము క్రైస్తవులని ఇతరులకు తెలియాలి.

2018 ఫిబ్రవరి 16-28 **క్రైస్తవనాడు** ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 5

**●యేసు అంటే ఖాళీ సిలువేనా? (అది చెక్కో లేక ఇనుపముక్కో స్తోమతుంటే వెండి బంగారాలో అవచ్చుగాక!**

**●పరిశుద్ధాత్మ అంటే పావురం (పక్షి) అని చూపుతూ చెప్పే దౌర్భాగ్యపు బోధలు ఇంకెంతకాలం? బోధకులారా మీరు మారరా? విశ్వాసుల్ని మారనివ్వరా? - బ్రదర్ వైకెయార్, హోలీ బైబ్లిసిస్ట్.**

**యేసుక్రీస్తుని కలిగున్నవారిని ఎవరూ మోసగించలేరు! వారు ఎవర్నీ మోసం చేయరు!! ..అవునా? కాదా? ఆలోచించాలి!**

# యాత్రికుని ప్రయాణం



బిషప్.ఎం.ఎ.పాల్

**మా**నవ జీవితం వికసించిన పువ్వువంటిదని, నీటి బుడగ వంటిదని, నీడలాంటిదని ఒక కథను పోలినదని, అది ఒక యాత్ర అని రకరకాలుగా చెప్పుకోవడం మనము వింటూ ఉంటాము; నిజమే. అయితే ఈ భూమిమీద పుట్టిన ప్రతి మానవుడు ఒక దినాన చేరవేసిన గమ్యాన్ని సృష్టికర్త నిర్ణయించాడు. అదే జీవముగల దేవుని నివాసస్థలమైన "సీయోను". అదే నిత్యరాజ్యం. కొందరు యాత్ర ప్రారంభించి వైఫల్యం చెందుతున్నారు. కారణము ఏమిటంటే దేవుడు తమకు సిద్ధపరచిన గమ్యమును గూర్చి తెలియకపోవుట, తెలిసినా దానిని గూర్చిన నిరీక్షణ లేకపోవుటయే.

పరిశుద్ధ గ్రంథములో ఒక వ్యక్తి 120వ కీర్తనలో యాత్ర ప్రారంభించి 134వ కీర్తనలో స్తుతి ఆరాధన యోధుడైన దావీదును జ్ఞాపకం చేసుకుంటున్నాడు. అతని యాత్ర ప్రారంభ దినాలలో తాను కేదారు గుడారములలో నివసించానని చెప్పుచున్నాడు.

**"అయ్యో, నేను మెషెకులో పరదేశినై యున్నాను. కేదారు గుడారముల యొద్ద కాపురమున్నాను. కలహప్రియునియొద్ద నేను చిరకాలము నివసించినవాడను. నేను కోరునది సమాధానమే. అయినను మాట నా నోట వచ్చినతోడనే వారు యుద్ధమునకు సిద్ధమగుదురు"** (కీర్తన 120:5,6,7).

కేదారు నివాసులు ఇష్మాయేలు సంతానము. వారు యుద్ధ కాంక్ష కలిగినవారు. సమాధానము కోరుకొనని జనాంగము. వారితో ఈ యాత్రికుని ప్రయాణం ప్రారంభంలో ఆనందముగా ఉన్నప్పటికీ చివరికి చేదు అనుభవాన్ని మిగిల్చింది. అతడు దుష్టసహవాసము వలన చాలా వేదన అనుభవించాడు. అతనికి కలిగిన నిందలు, అవమానాలు, అతనిలో దీనత్వము కలుగజేసాయి. కనుకనే యాత్రికుని దర్శనం మారినది. అతడు ఓ క్రొత్త సమూహమును చూచి వారితో సాంగత్యము చేసాడు. ఆ సమూహపు ప్రభావము వలన కొండలవైపు కన్నులెత్తాడు; క్షేమము నెమ్మది కొరకు పైనున్న వాటిని వెదకుట ప్రారంభించాడు. **దేవుని వలననే తనకు సహాయము దొరుకునని గుర్తించాడు.** కీర్తన 121:2

స్నేహితులారా! దేవునిని ఆరాధించు ఒక సమూహము యాత్రికుని జీవితాన్ని ప్రభావితం చేసినప్పుడు మానవాళి కొరకు పవిత్రమైన రక్తాన్ని చిందించిన యేసు క్రీస్తును రక్షకునిగా కలిగిన మనము ఎందరి జీవితాలను ప్రభావితం చేయగలమో ఆలోచించండి.

**"దేవుని మందిరమునకు జనులు వెళ్ళుదుమని చెప్పినప్పుడు అతడు బహుగా సంతోషించాడు"** (కీర్తన 122:1). అప్పటివరకు సృష్టికర్తకు బదులుగా సృష్టాన్ని పూజించిన యాత్రికుడు సృష్టికర్తను ఎరిగిన తరువాత తన జీవితపు గురిని, గమ్యాన్ని గుర్తించాడు.

**"యెహోవా సీయోనును ఏర్పరచుకొని యున్నాడు. తనకు నివాసస్థలముగా దానిని కోరుకొనియున్నాడు. ఇది నేను కోరిన స్థానము, ఇది నిత్యము నాకు విశ్రమ స్థానముగా నుండును. ఇక్కడనే నేను నివసించెదను. దాని ఆహారమును నేను నిండారులుగా దీవించెదను. దానిలోని బీదలను ఆహారముతో తృప్తిపరచెదను"** (కీర్తన 132:13,14,15).

ఈ దినాలలో అనేకులు చుక్కానిలేని నావవలె గమ్యము లేనివారై తరుగుతూ ఉంటారు. మరికొందరు పరలోక రాజ్యములో చేరు మార్గము తెలిసిన అది మా భక్తి మార్గము కాదు అంటారు. గమ్యము లేనివారైనా, దేవుడు సిద్ధపరచిన స్థలమునకు చేర్చు యాత్ర చేయని వారెవరైనా అగ్ని గుండములో ప్రవేశింపక తప్పదు. అది సాతాను అతని అనుచరులకు సిద్ధపరచిన స్థలము. అక్కడికి చేరిన తరువాత పశ్చాత్తాపపడినా ప్రయో జనం ఉండదు. ధనవంతుడు లాజరు చరిత్ర మీకు తెలియనిది కాదు కదా! యాత్రికుడు విశ్వాసులకు తండ్రియైన అబ్రహాము గాని, యాకోబు గాని, ఇస్సాకును గాని జ్ఞాపకము చేసుకొనక దావీదును జ్ఞాపకం చేసుకుంటున్నాడు. ఎందుకు?

## 1. దావీదు యొక్క సమర్పణా జీవితం :

**"యెహోవా, దావీదునకు కలిగిన బాధలన్నిటిని అతని పక్షమున జ్ఞాపకము చేసికొనుము. అతడు యెహోవాతో ప్రమాణపూర్వకముగా మాట యిచ్చి, యాకోబు యొక్క బలిష్ఠునికి మ్రొక్కుబడి చేసెను. ఎట్లనగా యెహోవాకు నేనొక స్థలము చూచువరకు యాకోబు యొక్క బలిష్ఠునికి ఒక నివాసస్థలము నేను చూచువరకు నా వాసస్థానమైన గుడారములో నేను ప్రవేశింపను, నేను పరుండు మంచము మీదికెక్కను. నా కన్నులకు నిద్రరానియ్యను. నా కన్ను రెప్పలకు కునికిపాటు రానియ్యననెను"** (కీర్తన 132:1-5).

పై వాక్యము దేవుని యెడల దావీదునకు గల ప్రేమను, అతని యథార్థ హృదయమును తెలియజేయుచున్నది. దేవునికి గుడారము నిర్మింపబడునంత వరకు తన సుఖాన్నంతటిని త్యాగం చేయుటకు సిద్ధపడిన వ్యక్తి దావీదు. **'నన్ను ఘనపరచువానినే నేను ఘనపరుస్తారు'** అని సెలవిచ్చిన దేవుడు తనను ఎంతగానో ఆరాధించు హృదయముగల గొఱ్ఱెలకాపరియైన దావీదును ఇశ్రాయేలీయులకు మహారాజుగా చేసాడు. దావీదు దేవుని సాక్ష్యపు గుడారపు విషయమై ఎంత శ్రద్ధ కలిగియున్నాడో ఇశ్రాయేలీయుల చరిత్రను వివరించిన స్తెఫెను మాటలలో గమనించగలము. **"సాక్ష్యపు గుడారము దావీదు దినముల వరకు ఉండెను. అతడు దేవుని దయను పొందెను"** (అపో. 7:4,5). దేవుడు చూపిన మాదిరి చొప్పున మోషేచేత తయారుచేయబడిన సాక్ష్యపు గుడారము యెహోవా నివాసస్థలమని, ఆయన మహిమ ఎల్లప్పుడు ఆ గుడారముపై ఉన్నదని గుర్తించిన దావీదు, దాని విషయమై మిక్కిలి శ్రద్ధను కనుబరిచాడు. కనుకనే అతడు దేవుని దయను పొందాడు.

ఈ రోజుల్లో అనేకులు సేవ చేయుచున్నాము అంటున్నారు కానీ, సేవ ఎలా చేస్తున్నారు అనునది ప్రాముఖ్యం. దేవుని చిత్తానుసారమైన సేవ మిమ్మును మాత్రమే గాక మీ ద్వారా అనేకులలో శుభప్రధమైన నిరీక్షణ కలుగజేసి, దేవుని దయను పొందుటకు యోగ్యులుగా చేసి, నిత్యరాజ్యమునకు చేర్చగలదు. దైవజనుడైన మోషే దేవునియొద్దనుండి ధర్మశాస్త్రమును పొందినవాడు; దేవునితో ముఖాముఖిగా మాట్లాడినవాడు. అంతటి దైవజనుడు ఒకరోజున ప్రజలయెదుట దేవుని నామమును పరిశుద్ధపరచలేకపోయాడు. అంతే! లక్షలకొలది ఇశ్రాయేలీయులను వాగ్దానదేశమునకు నడిపించుటకు నాయకునిగా ఎన్నుకొనబడిన మోషే ఆ దేశములో ప్రవేశించకుండానే తనయాత్రను ముగించవలసి వచ్చినది. దేవునిని ఘనపరచని సేవ ముగింపు ఈలాగే ఉంటుంది.

ప్రియులారా! సేవాజీవితంలో దేవునిని ఘనపరచే హృదయం, ఆయన కొరకు సమస్తఉను నష్టముగా, పెంటతో సమముగా ఎంచుకొనే మనస్సు కలిగియుండాలి. అప్పుడే ఆయన చిత్తానుసారమైన సేవ చేయగలము. లోకాన్ని, సేవను మిళితం చేస్తే చివరకు గమ్యాన్ని చేరలేం. కొందరు రక్షింపబడినప్పుడే గమ్యాన్ని చేరినట్లుగా భావిస్తారు. అది పొరపాటు. రక్షణ అనునది ఒక వ్యక్తి మార్పు చెందాడు అనుటకు ఒక ప్రాథమిక అనుభవం మాత్రమే. ఆ తరువాత అతడు సజీవయాగముగా తనను దేవునికి సమర్పించుకొనుట ద్వారా పరిశుద్ధపరచబడి, పరిశుద్ధాత్మ అనుభవములో అంతము వరకు కొనసాగినప్పుడు మహిమలో చేర్చబడతాడు. ఇది కడవరి రక్షణ. ఇది ప్రతీ విశ్వాసి గమ్యమైయుండాలి.

దావీదు యెహోవాకు నివాసస్థలము కట్టువరకు నేను నా గుడారములో ప్రవేశింపను అని దేవునితో నిబంధన చేసాడు. అయితే దేవుడు దావీదు హృదయాన్ని, సమర్పణను, త్యాగమును తనపట్ల ప్రేమను యెరిగినవాడై ప్రవక్తను పంపి **"నీ కుమారుని ద్వారా నాకు ఒక మందిరము కట్టబడుతుంది. నీ కుమారునికి నేను తండ్రిగా ఉంటాను"** అని వాగ్దానం చేసాడు **(2 సమూయేలు 7:14).** ఇది దావీదు జీవితంలో ఒక గొప్ప అనుభవం. తండ్రి దేవుని కొరకు తన సుఖాన్ని త్యాగం చేయుటకు సిద్ధపడినప్పుడు దేవుడు అతని కుమారునిగా తండ్రిగా నేనుంటానని వాగ్దానం చేస్తున్నాడు. ప్రియులారా! ఈ అనుభవములో ప్రతి విశ్వాసి, సేవకుడు నడిపించబడాలని నా ఆకాంక్ష.

## 2. దావీదు తండ్రి స్వభావమును ప్రత్యక్షపరచాడు :

దావీదు కుమారుడైన అబ్షాలోము రాజ్యకాంక్ష కలిగి తండ్రికి విరోధముగా ప్రవర్తించినందున దావీదు సింహాసనం విడిచి పారిపోయాడు. ఆ సమయములో ప్రతి ఒక్కరూ దావీదును కుమారునితో యుద్ధమునకు ప్రేరేపించిన వారే. కానీ అతడు తన కుమారుని హతము చేయుము అని సైనికులకు సెలవియ్యకపోగా, నన్నుబట్టి అబ్షాలోము యెడల దయచూపుము అని బ్రతిమిలాడుట గమనించండి. తన వేదనకు, కన్నీటికి, అవమానానికి కారకుడు కుమారుడే అయినప్పటికి దావీదు తన కుమారుని నాశనాన్ని కోరుకోలేదు. నిజమైన తండ్రి తన పిల్లల నాశనాన్ని కరుకోడు. మరియు వారిమీద ఆధాదపడడు; వారి కొరకు తానే సంపాదించి పెడతాడు. వారి కొరకు తనకున్న ద్రవ్యమును వ్యపరచుటకు సిద్ధపడతాడు; **ఇది తండ్రి స్వభావము.** ఈలాంటి మనస్సు కలిగినవారు నేటి క్రైస్తవ సంఘానికి చాలా అవసరం.

అపోస్తలుడైన పౌలు కొరింథి సంఘానికి ఇలా వ్రాయుచున్నాడు. **"నాకు కలిగినది యావత్తు మీ ఆత్మల కొరకు బహుసంతోషముగా వ్యపరచెదనని; నన్ను నేను వ్యయపరచుకొందును"** అని అంటున్నాడు **(2 కొరింథి 12:15)**. సేవకులు సంఘానికి కాపరులు. వారు తండ్రి మనస్సు కలిగినవారుగా ఉన్నప్పుడు ఆ సంఘములోని పిల్లలు పోషింపబడి, సిద్ధపరచిన గమ్యాన్ని చేరుకోగలరు.

## 3. శ్రమల ద్వారా విధేయత నేర్చుకున్నాడు :

గొఱ్ఱెల కాపరి అయిన దావీదు ఫిలిష్తీయుడైన గొల్యాతును సంహరించాడు. ఆ తదుపరి రాజైన సౌలు తనకు, తన సైన్యానికి చేసిన మేలుకు ప్రతిగా దావీదుకు కీడు చేయనుద్దేశించాడు. నిర్నిమిత్తముగా దావీదును తరిమాడు అతనికి కొండలలో అరణ్యములలో తిరుగవలసిన పరిస్థితి ఏర్పడినది. ఓ చోట శత్రువుల బారినుండి తప్పించుకోవడానికి వెఱ్ఱివానివలె ప్రవర్తించాడు. అతడు శ్రమల కొలిమిలో కాల్చబడ్డాడు. ఒక రోజున తనకున్న సమస్తాన్ని పోగొట్టుకొని, శక్తిలేనంతగా ఏడ్చాడు. అయితే దావీదు జీవితంలో ఒక గొప్ప విశేషమేమంటే - అతడు అన్ని సందర్భాలలో తన గురిని యెహోవా మీద నిలిపాడు; ఆయన యొద్దనే విచారణ చేసాడు. ఆయనయందు భయభక్తులు గలవారికి ఏ మేలు కొదువలేదు అని విశ్వాసముతో చెప్పగలిగాడు. శోధింపబడిన దావీదు సువర్ణముగా మార్చబడ్డాడు. తన శ్రమానుభవములో దేవుడు తనకు తోడుగా వున్నాడని గుర్తించాడు. నా దేవునికి నివాస స్థలము కట్టువరకు నేను నా గుడారములో ప్రవేశింపను అని ప్రమాణము చేసాడు.

ప్రియులారా! శ్రమలు - దీనత్వమును, విధేయతను నేర్పుతాయి. **ప్రభువైన యేసుక్రీస్తు శ్రమల ద్వారా విధేయతను నేర్చుకున్నాడు** (హెబ్రీ 5:8). మనము శ్రమలనుభవించి దేవుని రాజ్యములో చేరవలసియున్నది అని దేవుని వాక్యం చెప్పుచున్నది. యేసుక్రీస్తును రక్షకునిగా కలిగిన మన జీవితాల ద్వారా అనేకులకు క్రీస్తు ప్రేమను ప్రత్యక్షపరచాలి. నిరీక్షణ లేని ప్రతి ఒక్కరిలో నినీక్షణ కలుగజేయాలి. దావీదు వెళ్ళిన అనుభవాలే యాత్రికుడు దావీదును జ్ఞాపకం చేసుకోవడానికి ప్రధాన కారణం. ఈ అనుభవాలు మనము గురిని చేరుటకు ఉపయోగపడు సాధనాలు.

పాఠకులారా! దావీదు నిర్మించాలని తీర్మానించుకున్నది దేవుని మందిరం; అది భూసంబంధమైనది. క్రొత్త నిబంధన కాలములో నివసించుచున్న మనము దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నామని అపోస్తలుడైన పౌలు సెలవిచ్చుచున్నాడు (ఎఫెసీ 2:19-22). **"తన యెడల యథార్థ హృదయము కలవారి కొరకు యెహోవా కనుదృష్టి లోకమంతట సంచారము చేయుచున్నది"** కనుక మనము యాత్రికుని వలె యథార్థ హృదయము కలవారమై, దావీదు వలె దేవుని దయను పొంది, ఆయనకిష్టానుసారమైన వారిగా జీవించాలని నా ప్రార్థన.

**దావీదు యెహోవాకు నివాసస్థలము కట్టువరకు నేను నా గుడారములో ప్రవేశింపను అని దేవునితో నిబంధన చేసాడు. అయితే దేవుడు దావీదు హృదయాన్ని, సమర్పణను, త్యాగమును తనపట్ల ప్రేమను యెరిగినవాడై ప్రవక్తను పంపి "నీ కుమారుని ద్వారా నాకు ఒక మందిరము కట్టబడుతుంది. నీ కుమారునికి నేను తండ్రిగా ఉంటాను" అని వాగ్దానం చేసాడు.**





# క్రైస్తవంలో.. వివాహాలకు ఇబ్బందులెదుర్కొంటున్న కాపు, కమ్మ, రెడ్డి తదితర కులాలు?!

క్రీస్తునంగీకరించిన కాపు, కమ్మ, రెడ్డి తదితర కులాల వారు వివాహ సమయంలో అనేక ఇబ్బందులెదుర్కొంటున్న వైనాలు కనబడుతున్నాయి.. వినబడుతున్నాయి. అందుక్కారణం – ఏ కులం నుంచి క్రీస్తుని అంగీకరించి వచ్చారో అదే కులానికి చెందిన వారినే కోరుకోవడమే కాగలదు. క్రీస్తునంగీకరించిన వారికి కులాలతో పనిలేదన్నది అందరికీ తెలిసిందే. అయితే ఆ సంగతిని ఆ యా కులాల నుంచి వచ్చినవారికి సరైన విధాన బోధించే విధానంలో పాస్టర్లు అనేకసార్లు అనేకచోట్ల ఫెయిలౌతున్నారు. అందువల్ల ఆ యా కులాల వారికి వివాహ సమయాల్లో అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారన్నది గమనార్హం. అందులో ఒకటి – క్రీస్తుని నమ్మిన మీఇంటే వివాహాలకు ఇబ్బందులు ఎదురగుట చూస్తున్నాం. ఇక మేము క్రీస్తును నమ్మితే మా పరిస్థితీ అలానే కాగలదని పైన చెప్పబడిన కులాల నుంచి క్రీస్తుని నమ్మనివారు అనేకచోట్ల ఆ యా కులాలవారిని ప్రశ్నిస్తున్నారని తెలుస్తోంది. అది ఓ రకంగా క్రీస్తుని నమ్మడానికి ఆటంకంగా పరిణమించుట బాధాకరం. అవునో కాదో ఆలోచించాలి! ఈ పరిస్థితి సంఘంలోనుంచి పోవాలి!!

**దీనికి పరిష్కారం?**

**"పాస్టర్లు తమ సంఘాల్లోనున్న ఆ యా కులాల కుటుంబీకులను ఇతర చోట్ల ఉన్న పాస్టర్లకు తెలుపుతూ సాగడమే".** అందు సొంతలాభాపేక్ష ఉండకుండేట్లు చూసుకోవాల్సిన బాధ్యత మాత్రం పాస్టర్లదే. పాస్టర్లు చాలాచోట్ల మ్యారేజీ బ్రోకర్లకంటే హీనంగా ప్రవర్తిస్తుంటారనీ వింటున్నాం. ఇది కడు దౌర్భాగ్యం. అలాంటి పాస్టర్లవల్లే సంఘాల్లో ఇలాంటి అనేక పరిస్థితులు దాపురిస్తున్నాయన్న చర్చలూ వినబడుతుంటాయి. అయినా అటువంటి పాస్టర్లు మార్పు చూపట్లేదని తెలుస్తోంది. యేసు మనల్ని పిలిచింది సువార్త ప్రకటించమని. పెళ్లిళ్ల బ్రోకర్లుగా మారమని గాని, ఆ విధంగా బ్రతుకీడ్చమని గాని కాదంటున్నారు వాక్యంలో పట్టున్నవారు.


నిస్వార్థపరులైన సేవకులు తక్కువగా ఉండటంవల్లే ఈ పరిస్థితి అంటున్నారు క్రైస్తవంలో అనేకమంది పెద్దలు. పాస్టర్లు విశ్వాసులయొద్ద 'కాపరి' వలే ఉండాలి. వారిని కాయాలి. వారిని కాయుట అంటే విశ్వాసుల కుటుంబాలో ఏ సమయానికి ఏవి జరగాలో అవి ఆ సమయాల్లోనే జరిగేట్లు చూడాలి.. జరగాలి. అలాంటి సంఘాల కాపర్లనే నిఖార్సైన సేవకులని గుర్తించండని హితవుపలికే పెద్దల మాట ఎన్నదగిందే. ఆ మాట అటు విశ్వాసులకు, ఇటు పాస్టర్లకు, ఈమధ్యే కొత్తగా పుట్టుకొచ్చే క్రైస్తవ నాయకులనిపించుకొంటున్న వారికీ వర్తిస్తుందని క్రైస్తవులైన వారందరూ ఎరగాలంటున్నారు వాక్యాన్ని తమ జీవనంలో చూపేవారు. అవునోకాదో ఆలోచించాలి. అవునంటే ఇకపైనైనా కాపర్లు సంఘస్తులను వాక్యానుసారం కాయాలి.. మేపాలి. అపుడేలోటూ సంఘాల్లో కనబడదు. అలాంటి సంఘాల పాస్టర్లు, విశ్వాసుల కుటుంబాలే సమాజానికి అవసరం. అవే సమాజాన్ని ప్రభావితం చేయగలవు. యేసుక్రీస్తు మహిమను తమలో లోకానికి చూపగలవు. ఏమంటారు? దీనిపై మీ స్పందనా తెలిపే అవకాశం ఉంది. తప్పక రాయండి – **బ్రదర్ వైకెయార్**, హోలీ బైబ్లిసిస్ట్.

# పాఠకులకో సదవకాశం.. మీరే రచయితలు!

**దేవుని గురించి వ్రాయాలనుందా? అయితే పరిశుద్ధ గ్రంథంపై మీకొచ్చే తలంపులేవైనా మాకు తెలపండి. వాటిని లేఖనానుకూల శీర్షికగా మలచి 'క్రైస్తవనాడు' ప్రచురిస్తుంది. తద్వారా మీకొచ్చే దైవికతలంపులు అనేకులకు ఆదరణకర రచనలుగా మార్పుచెందుతాయి. అనేకులను ఆశీర్వాద పాత్రులనుగా మారుస్తాయి. తద్వారా మనకు ఆశీర్వాదాలు వస్తాయి. ఆ రచన మీ రచనగా మీ ఫోటోతోనే ప్రచురిస్తాం. పాఠకుల్లో రచనాశక్తి పెంపొందింపజేయాలన్నదే 'క్రైస్తవనాడు' కోరిక. తలంపు మీరు వ్రాసి పంపండి.. దాన్ని విస్తరించి ఉచితంగా ప్రచురిస్తాం. ప్రోత్సాహకానుక పంపుతాం.**

# తెలుసుకుందాం!

## ★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



వజ్రాల కంటే కెంపులు ఖరీదైనది



❖ ఫోన్లు వచ్చిన తొలిరోజుల్లో 'హెలో'కు బదులుగా 'ఏహేయ్' అనేవారు.

❖ రోజూ అరగంట జాకింగ్ చెయ్యడం వల్ల ఏకాగ్రత, దృశ్యసంబంధ జ్ఞాపకశక్తి మెరుగుపడతాయి.

❖ స్పెయిన్ అంటే కుందేళ్ల భూమి అని అర్థం.

❖ ఇంకా లోతుకు వెళ్లేందుకు మొసళ్లు రాళ్లను మింగుతాయట.

❖ న్యూయార్క్‌లో పార్కింగ్‌ఫైన్ కింద వసూలయ్యే మొత్తం ఏడాదికి 1330 కోట్ల రూపాయలు.

❖ హాలీవుడ్ నటుడు టామ్ హాంక్ అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహాం లింకన్‌కు బంధువు.

❖ నీరు మరిగే ఉష్ణోగ్రత ( 100 డిగ్రీల సెంటీగ్రేడు) కంటే మనిషి లాలాజలం మరిగే ఉష్ణోగ్రత ఎక్కువ.

❖ 80 సంవత్సరాలంటే ఎన్ని గంటలో తెలుసా... సరిగ్గా 700800!

❖ మనిషి పక్కటెముకలు ఏడాదికి 50 లక్షలసార్లు కదులుతాయి.

❖ ఖడ్గమృగాలు నీళ్లు లేకుండా అయిదు రోజులు బతకగలవు.

❖ పురుషులు వేసుకునే జాకెట్ స్లీవ్స్‌కు గుండీలు పెట్టే ఫ్యాషన్‌కు ఆద్యుడు నెపోలియన్ బోనపార్టె.


❖ క్రీ.పూ. 200 ప్రాంతంలో గ్రీసులోని స్పార్టా నగరంలో ఒక్కో పౌరుడికీ 20 మంది బానిసలుండేవారట.

❖ టీవి వచ్చిన తొలినాళ్లలో సబ్బు (డిటర్జెంట్) పౌడర్ తయారీదారులే సీరియళ్లను సమర్పించే వారు. అందుకే ధారావాహికలను 'సోప్స్' అనడం పరిపాటి.

❖ 1572వ సంవత్సరం వరకూ ఇంగ్లిష్‌లో 'మస్కిటో' అనే పదము లేదు. అప్పటి వరకూ దోమలను 'బైటింగ్ ఫైస్' అని పిలిచేవారు.

❖ పిల్లలుకు బాగా నచ్చే 'పోక్‌మాన్' అంటే పాకెట్ మాన్‌స్టర్.

కుక్కలన్నింటిలో జర్మన్ షెపర్డ్ జాతి మనుషులను ఎక్కువగా కరుస్తాయట!



❖ ఎరుపు రంగును తదేకంగా చూడటం వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది.


❖ నీటి బరువులో 98 శాతం ఆక్సిజన్‌దే.

✻ ప్రపంచం మొత్తం మీదా 33 వేలకు పైగా రేడియోస్టేషన్లు ఉన్నాయి.


✻ అమెరికా మహిళల్లో సగానికి పైగా (51శాతం) ఒంటరిగా జీవిస్తున్నారు.



✻ శుక్రగ్రహం తప్ప సౌర వ్యవస్థలోని అన్ని గ్రహాలు గడియారానికి వ్యతిరేక దిశలో తిరుగుతాయి.



✻ మామూలుగా మాట్లాడినప్పటి కన్నా గుసగుస లాడినప్పుడు గొంతు కండరాల మీద ఎక్కువ ఒత్తిడి కలుగుతుంది.



✻ తిమింగలాన్ని వేటాడగల ఏకైక జీవి 'ఓర్కా'

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# స్వార్థము

(గతసంచిక తరువాయి) **'అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసికొనుము. ఏలాగనగా మనుష్యులు స్వార్థప్రియులు, ధనాపేక్షులు బింకములాడువారు అహంకారులు దూషకులు తలిదండ్రులకు అవిధేయులు కృతజ్ఞత లేనివారు అపవిత్రులు అనురాగ రహితులు అతిద్వేషులు అపవాదకులు అజితేంద్రియులు క్రూరులు సజ్జనద్వేషులు ద్రోహులు, మూర్ఖులు, గర్వాంధులు, దేవునికంటె సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు, పైకి భక్తిగలవారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించనివారనై యుందురు. ఇట్టివారికి విముఖుడవై యుండుము.'**
– 2 తిమోతి 3:1-5


డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

అంత్య కాలములలో స్వార్థపరులు ఎక్కువైపోతారు. తలిదండ్రులను కూడ నిర్లక్ష్యపెడుతున్నారు. తలిదండ్రులు కని పెంచి, ఎంతో కష్టపడి పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారు. పిల్లల కొరకు వారి సుఖసంతోషములు త్యాగము చేసి గొప్పవారిని చేస్తే వృద్ధాప్యములో తలిదండ్రులను నిర్లక్ష్యపెట్టి తమ సొంత కార్యములనే చూసుకుంటున్న స్వార్థపరులుగా మారిపోతున్నారు. అట్టివారు ఎన్నడూ అభివృద్ధిపొందరు. పరిశుద్ధ గ్రంథములో తలిదండ్రులను ప్రేమించి వారిని సన్మానించాలని ఉంది. అట్టివారిని దేవుడు ఆశీర్వదిస్తాడు. కాబట్టి పిల్లలు స్వార్థము వదిలిపెట్టి మీ తలిదండ్రులను ప్రేమించాలి. వారిని గౌరవిస్తూ వారిపట్ల నీకున్న బాధ్యతలు సక్రమముగా నిర్వహించాలి.

దేవుడు మీరు సర్వలోకమునకు ఉప్పయి యున్నారని చెప్పాడు. ఉప్పు దేంట్లో వేసినా అది కరిగిపోతుంది. ఆ పదార్థములకు రుచినిస్తుంది. నీవు ఉప్పులాగా కరిగిపోతు నీ ద్వారా ఇతరులకు దీవెన కలుగునట్లు ఇతరులకు సహాయపడాలి. దేవుని చిత్తము జరిగించాలన్నా నిన్ను నీవు తగ్గించుకోవాలి; అట్టివారిని దేవుడు చుక్కలంటే రీతిగా హెచ్చిస్తాడు. ఉప్పువలే కనబడకుండ కరిగిపోవాలి. నేను తగ్గించుకోను, నేను కరిగిపోను, కష్టపడనంటే దేవుని ఆశీర్వాదములు పొందలేవు. కుటుంబములోనైనా, సేవలోనైనా త్యాగము వహించేవారు కరవైపోయారు; స్వార్థప్రియులే ఎక్కువైపోయారు.

**'ఆయన బయలుదేరి మార్గమున పోవుచుండగా ఒకడు పరుగెత్తికొనివచ్చి ఆయన యెదుట మోకాళ్లూని – సద్బోధకుడా, నిత్యజీవమునకు వారసుడనగు టకు నేనేమి చేయుదునని ఆయన నడిగెను. యేసు – నన్ను సత్పురుషుడని యేల చెప్పుచున్నావు? దేవుడొక్కడే గాని మరి ఎవడును సత్పురుషుడు కాడు. నరహత్య చేయవద్దు, వ్యభిచరింపవద్దు, దొంగిలవద్దు, అబద్ధసాక్ష్యము పలుకవద్దు, మోసపుచ్చవద్దు, నీ తలిదండ్రులను సన్మానింపుము అను ఆజ్ఞలు నీకు తెలియును గదా అని అతనితో చెప్పెను. యేసు అతని చూచి అతని ప్రేమించి – నీకు ఒకటి కొదువగానున్నది; నీవు వెళ్లి నీకు కలిగినవన్నియు అమ్మి బీదలకిమ్ము, పరలోకమందు నీకు ధనము కలుగును; నీవు వచ్చి నన్ను వెంబడించుమని చెప్పెను. అతడు మిగుల ఆస్తిగలవాడు, గనుక ఆ మాటకు ముఖము చిన్నబుచ్చుకొని, దుఃఖపడుచు వెళ్లిపోయెను.'**
– మార్కు 10:17-22.

ధనవంతుడు ప్రభువు వద్దకు వచ్చినప్పుడు పరుగెత్తుకొని వచ్చాడు. ప్రభువు నీకు ఒకటి కొదువగా ఉంది; నీ ఆస్తిని అమ్మి బీదలకిమ్మనగానే, ఆస్తిని వదులుకోవడము ఇష్టములేక ముఖమును చిన్నబుచ్చుకొని దుఃఖపడుతు వెళ్లిపోయాడు. ఆ ధనవంతుడు ఆస్తిని ప్రేమించి నిత్య జీవమును తృణీకరించాడు. ఆస్తి నిన్ను రక్షించదు. ఆపదలో నిన్ను ఆదుకొనదు, నీ వెంటరాదు. ప్రభువు దగ్గరకు పరుగెత్తుకొని వచ్చాడు గాని ఏమీ పొందకుండా వెళ్లిపోయాడు. స్వార్థప్రియులే దేవుని కంటే ధనమును ఎక్కువగా ప్రేమిస్తారు. కాబట్టి నీలోనున్న స్వార్థమును తొలగించుకోవాలి. దేవునికంటే ఎక్కువగా దేనినీ ప్రేమించకూడదు.

**'లోభముతట్టు కాక నీ శాసనములతట్టు నా హృదయము త్రిప్పుము.'** – కీర్తనలు 119:36 అని దావీదు భక్తుడు ప్రార్థిస్తున్నాడు. దేవుని నుండి దూరపరిచే వ్యర్థమైన కార్యములన్నిటిని నీ హృదయములో నుండి తొలగించుకొని దేవుని శాసనముల మీద నీ దృష్టియుంచాలి.

నీవు రోగములో ఉండేవారిని, చెరసాలలో ఉండేవారిని ఆకలిదప్పులతో అలమటిస్తున్న వారిని జ్ఞాపకము చేసుకోవాలి. వారికి సహాయము చేయాలి. ప్రభువు ప్రేమను వ్యక్తపరచాలి. ఎప్పుడూ నీ కార్యములను గూర్చియే ఆలోచించకుండ ఇతరుల కార్యములలో కూడ సహాయపడాలని ప్రభువు ఉపమాన రీతిగా శిష్యులకు బోధించాడు.

**'నేను ఆకలిగొంటిని, మీరు నీకు భోజనము పెట్టితిరి; దప్పిగొంటిని, నాకు దాహమిచ్చితిరి; పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి; దిగంబరినై యుంటిని, నాకు బట్టలిచ్చితిరి; రోగినైయుంటిని, నన్ను చూడవచ్చితిరి; చెరసాలలో ఉంటిని నాయొద్దకు వచ్చితిరని చెప్పును. అందుకు నీతిమంతులు – ప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొని యుండుట చూచి నీకాహారమిచ్చితిమి? నీవు దప్పిగొని యుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితిమి? ఎప్పుడు పరదేశివై యుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివై యుండుట చూచి బట్టలిచ్చితిమి? ఎప్పుడు రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను చూచి, నీయొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు. అందుకు రాజు – మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును.'** – మత్తయి 25:35-40

ఇతరులకు సహాయపడితే ప్రభువుకు సహాయము చేసినట్లేనని ఈ ఉపమాన భావము. అట్టివారిని నా తండ్రి చేత ఆశీర్వదింపబడినవారు అని అంటున్నాడు. మన కొరకు ప్రాణము పెట్టి రక్షించిన ప్రభువు కార్యాభివృద్ధియందు ఆసక్తి కలిగి యుండాలి. రోగులను చూచినప్పుడు వారిని పరామర్శించి వారి స్వస్థత కొరకు ప్రార్థించాలి. పేదవారిని చూచినప్పుడు కనికరపడి వారికి సహాయము చేయాలి. స్వార్థముగా నీవెంత కూర్చుకొని దాచుకున్నా దేవుని సెలవు లేకుండ దానిని అనుభవించలేవు. ఆహారం తిని, తృప్తిగా ఉండలేవు. ధనవంతుడు స్వార్థముతో తన ప్రాణముతో మాట్లాడుతున్నాడు. తిని త్రాగి సుఖించుము అంటున్నాడు. ఎంత వెఱివాడు. దేవుడు అనుమతించనిదే ఎవరు నెమ్మదిగా ఉండగలరు. నీ నోట్లోకి ముద్ద దిగాలంటే దేవుని సెలవు కావాలి. కాబట్టి దైవభయము కలిగి స్వార్థమును విడిచిపెట్టాలి. పేదవారు, వస్త్రహీనులు, ఆకలిదప్పులతో ఉన్నవారిని కనికరించి వారికి చేతనైన సహాయము అందించాలన్నదే దేవుని చిత్తమైయున్నది.

**'జీవించువారికమీదట తమకొరకు కాక, తమ నిమిత్తము మృతిపొంది తిరిగి లేచినవానికొరకే జీవించుటకు ఆయన అందరి కొరకు మృతిపొందెననియు నిశ్చయించుకొనుచున్నాము.'**
– 2 కొరింథీ. 5:15

నీవు నీ కొరకు ప్రాణము పెట్టిన ప్రభువు కొరకు జీవించాలి. ఆయన నీకు సెలవిచ్చినది చేయాలి. దైవచిత్తము నెరవేర్చాలి. నీవేదో సంపాదించుకోవాలి, పేరు ప్రఖ్యాతులు గడించాలనే స్వార్థమైన కోరికలు వదిలిపెట్టి, ప్రభువు కొరకే జీవించాలి. పౌలు భక్తుడు – క్రీస్తుయేసు యొక్క మరణ పునరుత్థాన ప్రత్యక్షతల నిమిత్తము నాకు కలిగిన సమస్తమును పెంటతో సమానముగా యెంచుకుంటానని అంటున్నాడు. నీవు నీ కొరకే కాక స్వార్థము వదిలి ప్రభువు కొరకు జీవించాలి. నీలోనున్న స్వార్థము పూర్తిగా తొలగించుకొని ప్రభువు ప్రేమతో నింపబడి ఇతరులకు సహాయపడాలి.

**ప్రార్థన :** ప్రభువా, మా హృదయములో నుండి స్వార్థమును తొలగించి నీ ప్రేమతో నింపండి. మా గురించి మాత్రమే కాక మా కొరకు ప్రాణము పెట్టిన నీ కొరకు జీవించడానికి కృపనివ్వమని యేసు నామములో అడుగుతున్నాము తండ్రీ.. ఆమెన్!




- క్రీ.శ. 1911లో మనదేశంలో మొట్టమొదటిసారి వాయు మార్గాన ఉత్తరాల బట్వాడా ప్రారంభమైంది. ఆ రోజు విమానంలో అలహాబాదు నుంచి నైనీ (దాదాపు 6మైళ్ల దూరం)కి 6,500 ఉత్తరాలు బట్వాడా చేశారు. 1923 దాకా అమెరికాలో కూడా ఎయిర్‌మెయిల్ సదుపాయం లేదు. — 18 ఫిబ్రవరి
- క్రీ.శ. 1986లో సుదీర్ఘకాలం పాటు అంతరిక్షంలో సేవలందించిన 'మిర్ స్పేస్ స్టేషన్'ను రష్యా ప్రయోగించింది. ఎనిమిది రోజులు తక్కువ పదిసంవత్సరాల పాటు భూకక్ష్యలో ఉన్న మిర్ మార్చి 23, 2001న దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో కూలిపోయింది. — 19 ఫిబ్రవరి
- క్రీ.శ. 1947లో భారతదేశానికి 1948 జూన్‌లోగా స్వాతంత్ర్యాన్నిస్తామని బ్రిటన్ ప్రధాని క్లెమెంట్ అట్లీ ప్రకటించాడు. — 20 ఫిబ్రవరి
- క్రీ.శ. 1937లో క్యాలిఫోర్నియాకు చెందిన వాల్డో వాటర్‌మ్యాన్ ఎగిరేకారును రూపొందించాడు. దాని పేరు 'ఏరోబైల్' — 21 ఫిబ్రవరి
- క్రీ.శ. 1953లో ఫ్రాన్సిస్ క్రిక్, డాక్టర్ జేమ్స్ వాట్సన్‌లు డి.ఎన్.ఎ. జన్యుపటాన్ని ఆవిష్కరించారు. (ఫిబ్రవరి 21) — 21 ఫిబ్రవరి
- క్రీ.శ. 1997లో స్కాట్‌లాండు ప్రభుత్వ పరిశోధన సంస్థ రోస్లిన్ ఇన్‌స్టిట్యూట్‌కి చెందిన శాస్త్రవేత్తలు ఇయాన్‌విల్మట్ నేతృత్వంలో తాము క్లోనింగ్ ప్రక్రియ ద్వారా 'డాలీ' అనే గొర్రెపిల్లను సృష్టించినట్లు ప్రకటించారు. (ఫిబ్రవరి 22) — 22 ఫిబ్రవరి
- క్రీ.శ. 2006లో ప్రపంచంలోనే అతిపెద్ద సెక్యూరిటీ కంపెనీ 'సెక్యూరిటస్' డిపోలో ప్రవేశించిన ఆరుగురు దొంగలు దాదాపు నాలుగొందల కోట్ల రూపాయలకు పైగా దోచుకుపోయారు. ఇది బ్రిటన్ చరిత్రలోనే అతిపెద్ద దోపిడి. — 22 ఫిబ్రవరి
- క్రీ.శ. 1503లో తొలి తెలుగు వాగ్గేయకారుడు అన్నమయ్య పరమపదించారు. — 23 ఫిబ్రవరి
- క్రీ.శ. 1962లో దేశంలో కలరాను నివారించే దిశగా కోల్‌కతలో 'ద కలరా రీసెర్చ్ సెంటర్'ను స్థాపించారు. — 23 ఫిబ్రవరి
- క్రీ.శ. 1952లో ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ పథకం తొలిసారి ఢిల్లీ, కాన్పూరుల్లో అమలైంది. — 24 ఫిబ్రవరి
- క్రీ.శ. 1568లో తెలివికీ చాతుర్యానికీ ప్రసిద్ధి పొందిన బీర్బల్ అస్తమయం. అక్బర్ అత్యంత అంతరంగిక సలహాదారుల్లో(నవరత్నాలు) కీలకమైన వ్యక్తిగా విదూషకుడిగా మాత్రమే ప్రపంచానికి తెలిసిన బీర్బల్ అఫ్గానిస్తాన్‌కు చెందిన పష్తూన్ తెగలతో జరిగిన యుద్ధంలో వీరోచితంగా పోరాడి మరణించాడు. బీర్బల్ మరణంతో కుంగిపోయిన అక్బర్ చాలా నెలల పాటు ఆ బాధ నుంచి తేరుకోలేకపోయాడనీ ఎవరితో మాట్లాడేవాడు కాదనీ చరిత్రకారులంటారు. — 25 ఫిబ్రవరి

UNITED PEOPLE'S FELLOWSHIP

40 రోజుల

సిలువ ధ్యానాలు

Watch Live Everyday

from 5:00 am to 6:30 am on

గాస్పెల్ TV GOSPEL

Download Free ANDROID APP ON Google Play Gospel TV

Watch our Live @

https://www.youtube.com/c/gospeltvindia

https://www.facebook.com/gospeltv.india



సిస్టర్. జాయ్ చెరియన్

Living Word Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota, Chairman, LWT College.



LIVING WORD

Theological College

Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

Offers

Bachelor of Theology

2 Years Residential Course

Qualifications

Born Again & Inter Pass

Contact for

Application & Prospectus

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU IN PURSUING YOUR CALL

## చాకిరేవు

-ఎడిటర్

# దేవుడే యజమాని

### మీరు దేవునికిని, సిరికిని దాసులుగా ఉండనేరరు ★

ప్రభువునందు ప్రియులకు యేసుక్రీస్తు పలికిన మాటగా పరిశుద్ధ గ్రంథమందున్న పై వచనాన్ని మనం గ్రహించుకుందాం. దేవునితో సమానులెవరైనా ఉన్నారా లేక ఉండగలరా ? అని అలోచిస్తే మనమైతే ఎవ్వరినీ ఆయనతో సమానులుగా చేయుటకు సాహసించలేము కాబట్టి లేరని, ఉండ బోరని ఖచ్చితంగా చెబుతాం. మరి యేసుక్రీస్తు ప్రభువే స్వయంగా దేవునితో సిరిని (ధనాన్ని ) సమానంగా చేసి మాట్లాడిన వచనాన్ని మీరు పైన చదివారు. సిరిని కూడా ఒక యజమానుడని ఆయన సంభోదించారు. మన బ్రతుకు కాలంలో మనకు ఇద్దరు యజమానులున్నారని ప్రభువు చెప్పుట వలన తెలిసింది. దాన్ని మనము కాదనలేము. ఇపుడు ఆలోచిద్దాం. మనం ఏ యజమానుని క్రింద ఉన్నామో? మన బ్రతుకు కాలంలో ఏ యజమానుని గూర్చి అధికంగా ఆలోచిస్తున్నామో? ఏ యజమాని మన జీవితాలను శాసిస్తున్నాడో సరిచూసుకోవాలి. ప్రొద్దున్న లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు మన ఆలోచనలు ఎవ్వరిచుట్టూ తిరుగుచున్నాయే మనకై మనం పరీక్షించుకుందాము! అలా పరీక్షించుకొని మన జీవితాలను దేవుడనే యజమాని వైపు త్రిప్పుకొనుట మేలు. దేవునికి అసాధ్యమైనది ఏమీ లేదని మనందరికి తెలిసిన సంగతే. అది మొదటి మూలపాఠాలలో ఒక వచనం. ఆయన తన కుమారుని ద్వారా లోకాన్ని రక్షించెను. తన బ్రతుకు కాలంలో యేసుక్రీస్తు దేవుని గొప్పతనం , శక్తిని , ప్రేమను , త్యాగాన్ని చూపించారు. దైవత్వము యొక్క "సర్వ పరిపూర్ణత" శరీరాకారముగా క్రీస్తునందు నివసించెనని వ్రాయబడిన వచన గొప్పదనాన్ని లోకానికి చాటి చూపారు. ఇది ఎవరూ కాదనలేని నిజం. అందుకారణంచే లోకములో ఉన్న వాటన్నిటిని (శరీరాశ, నేత్రాశ, జీవపుడంబము) జయించి "జయశాలి"గా ప్రపంచాన్ని తన క్రీస్తు శకం ద్వారా పరిపాలిస్తున్నారు. కానీ ఆయనను నమ్మిన అనేకులు ఆ దేవునికి దాసులుగా ఉంటున్నారా ?లేక లోకాధికారానికి (సిరికి) దాసులుగా ఉంటున్నారా? ఆలోచించుకొని సరిచేసుకోవాలి. ప్రభువైన యేసుక్రీస్తు లోకమును జయించియున్నానని పలికిన మాట మనందరి జీవితాలకు ఆదరణ కలిగించేది. నమ్మి ఆచరించవలసిన గొప్పమాట. లోకాన్ని జయించిన వానిని కలిగి యున్నామని చెప్పుకునే మనలో అనేకులు కలిగియున్నది ఎవరిని? దేవునినా ? సిరినా? ఆయన తన మూడున్నర సంవత్సరాల కాలంలో చేసిన దేవుని సువార్తాపరిచర్య యావత్తు ప్రపంచంలో విలసిల్లి ఈనాడు మనందరికీ తెలిసింది. ఆయనది ఎంత గొప్ప జీవితం? ఎంత గొప్ప త్యాగం? ఆలోచించాలందరూ. ఆయన దేవుని చిత్తాన్ని నెరవేర్చుట కొరకు తన జీవితాన్నే ధారబోసారు. అందులో ఎంత ప్రేముందో మీరు ఆలోచించాలన్నదే ఈ వ్యాస పరమార్థం. మరి మీ జీవితాలలో ప్రభువును తెలుసుకుని ఎన్నాళ్ళు అయింది. ఎన్నాళ్లు ఆయన్ను గూర్చి ఇతరులకు తెలియజేయకుండా ఉంటారు? ఆయనను గూర్చి, తండ్రియైన దేవుని గూర్చియు మరింకెప్పుడు తెలియజేస్తారు? అనేకులకు ఎప్పుడు ప్రకటిస్తారు? ఇవ్వన్నీ ఇప్పటికే మీరు చేస్తుంటే సంతోషం. అనేకుల జీవితాలల్లో ఎన్నో సంవత్సరాలు ఇప్పటికే గడిచిపోయుంటాయి. సువార్త (క్రీస్తు జనన, మరణ, పున:రుత్థానములు) తెలియని అనేకులకు ఇంకెప్పుడు ప్రకటిస్తారు. మూడున్నర సంవత్సరాలు ప్రభువు చేసిన సువార్త ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేసిందని నేను ఈనాడు మీకు చెప్పక్కర్లే! మరి ముఖ్యంగా మీ మీ జీవితాలలో ఎన్ని సంవత్సరాలు ప్రభువు నందు గడిచాయో, మరెన్ని సంవత్సరాలు ఆయనను యజమానునిగా భావించి ప్రకటించకుండా మౌనంగా ఉన్నాయో మీకైమీరు ఆలోచించుకోండి. ఆయన సులువైన కాడిని ఎత్తుకొని మీ జీవితంలో ఎన్నాళ్లు పయనించారో పరిక్షించుకోండి. సిరి అనే యజమానుని కాడి బహు చెడ్డది సుమా ! ఎందరో దానిని ఆశ్రయించి తమ జీవితాలను తామే ఇహమందు నాశనం చేసుకొని పరలోకానికి వెళ్ళుటకు మార్గం లేకుండా చేసుకుంటున్నారు. క్రైస్తవులు (క్రీస్తును అనుసరించినవారు) అలా కారాదనే ఆ పరమ తండ్రి మనపై ప్రేమతో వ్రాయించిన లేఖనాలే మనకు సాక్ష్యం పలుకుతున్నాయి.దేవుని యొదుట మనం నిల్చున్నప్పుడు లేఖనాలు పలికే సాక్ష్యం మనందర్ని పరలోకం చేర్చేదిగా ఉండాలి. లేకపోతే ఆ లేఖనాలే మనకు వ్యతిరేకమై సాక్ష్యం పలుకుట వలన దైవచిత్తానికి వ్యతిరేకులమై నరకానికి త్రోయబడతాము. వాటి సాక్ష్యం అంతటి బలమైనదని గ్రహించుకుందాము. దేవుడు మన సాక్ష్యాలను లక్ష్యపెట్టరు. లేఖన సాక్ష్యాన్ని బట్టి మనం పరలోకం పొందేవిధంగా జీవించాలి. మనమే కాదు గాని సర్వలోకము మనచే ప్రకటింపబడు సువార్త వలన రక్షింబడునట్లు శ్రమిద్దాం. అటువంటి జీవితాలకు "దేవుడే యజమానుడై" సదాకాలము తోడైయుండి నడిపిస్తారన్నది ముమ్మాటికి నిజం.



TV ద్వారా వాక్యపరిచర్య

వాక్యాన్వేషణ

ప్రపంచమంత ఉన్న క్రైస్తవులను ఆదరించుచున్న ఏకైక TV ప్రోగ్రామ్

ప్రసంగరత్న, దైవదాసులు

రైట్. రెవ. డా॥ పోల్సపల్లి శామ్‌కుమార్ గారు

దైవదీవెన ఆడియో, వాక్యానేషణ, వీడియో వర్తమానికులు.

ప్రతి రోజు

| | | | |
|---|---|---|---|
| ఆదివారం | ఉ॥ | 7.00 గం॥లకు | ప్రార్థన TV లో (VSP) |
| ఆదివారం | రా॥ | 7.00 గం॥లకు | ప్రేమసాక్షి TV లో |
| సోమవారం | రా॥ | 7.30 గం॥లకు | గాస్పల్ TV లో |
| మంగళవారం | ఉ॥ | 7.00 గం॥లకు | హెవెన్ TV లో |
| బుధవారం | ఉ॥ | 9.00 గం॥లకు | శుభవార్త TV లో |
| గురువారం | మ॥ | 12.00 గం॥లకు | ఆరాధన TV లో |
| శుక్రవారం | ఉ॥ | 9.00 గం॥లకు | ప్రార్థన TV లో (VZD) |
| శనివారం | ఉ॥ | 9.00 గం॥లకు | బర్‌జోనా TV లో |

వీక్షించండి... దైవ జ్ఞానం పొందండి

SAM KUMAR INTERNATIONAL MISSION

✆ 9666444222 www.aptu.org.in



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.